

శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్
ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

నేపథ్యం: నిరంతర స్మరణ

సంపుటి: 03 సంచిక : 1
17-06-2019


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాదా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

శ్రీ సార్ ఈ స్పీచ్ లో అంతర్యామి పై దృష్టి నిరంతరం ఎలా నిలుపు కోవాలో వివరిస్తున్నారు:
http://saimastersevatrust.org/Speeches/21March2008_AwarenessOfAntharyami.mp3

సద్గురుని వారి సందేశాన్ని మరవక మనం ఎలా నడచుకోవాలో వివరిస్తున్న సార్ సందేశం:
http://saimastersevatrust.org/Speeches/Caset4_Be_a_Begger_inurhome_MarupeMaranam_10Min.mp3


**శరీర మింద్రియం ప్రాణం అర్థ: స్వజన నాప్తవ భంధవాన్ | ఆత్మ ధారధికం సర్వం సద్గురుభ్యో: నివేదయేత్ ||**

**ఓం**

## నిరంతర ఎరుక

శ్రీ భరద్వాజ మాష్టారు ధ్యాన యోగ సర్వస్వం లో "స్మరణకు స్మరణే దోహదం చేస్తుంది" అని "పరిస్థితులలో ఉత్తమమైన మార్పు భగవంతుని అనన్యం గా స్మరించడం వల్ల మనం కోరక నే జరుగుతుంది" అని చెబుతారు. శ్రీ సార్ "మరుపే మరణం" (భగవత్ స్మరణ లేదా ఎరుక లో మరుపే మరణం తో సమానం) అని అంటారు. మనకు నిరంతరం స్మరణ ఎందుకు సాధ్యం కావడం లేదో శ్రీ సార్ వివరిస్తూ "పాపము అనే నూనె రాసుకోవడం వల్ల" (ఆలోచనలు అనే మురికి పట్టి ఉండడంవల్ల) సద్గురు స్మరణ, నిరంతర స్మరణ వైపు మన మనస్సు ఆకర్షింపబడుట లేదని, మనకు అది సులభ సాధ్యం కాలేదని చెబుతారు. అయితే ఈ పాపాన్ని పోగొట్టుకునే మార్గం ఏది ? అసలు నిరంతర స్మరణ ఎందుకు ? మనను సద్గురు స్మరణ నుండి దూరం చేసేవి పరిస్థితులా ? మన లోని లోటుపాట్లా ? వాని ని (వాడ లోని దొంగలను) గుర్తించి తొలగించుకునే దెలా ? సద్గురువు మనం నిద్రానమై ఉన్నప్పుడు, ఏమారి నప్పుడు సైతం అప్రమత్తులై రక్షిస్తున్న అనుభవాలను ప్రసాదిస్తూ మనలో ఏ మార్పు ఆశిస్తున్నారు ? ఎందరో సద్భక్తులకు, శ్రీ సార్, శ్రీ భరద్వాజ మాష్టారు మొదలగు సచ్ఛిష్యులకు గురువు నిరంతరం అండ నుండి క్లిష్టమైన జీవిత సంఘటనలు అలవోకగా జరిగేందుకు వారు ఏమి చేశారు ? ఎలా జీవించారు ? కొద్దిగా పరిశీలించు కుందామా?

శ్రీ సార్ చాలా తరచుగా తన వద్దకు వచ్చే భక్తులందరికీ శ్రీ స్వామి ని, శ్రీ సాయి ని సేవించుకొనే అందరికీ శ్రీ మాస్టారి పాట గా చెప్పే **మొదటి పాఠం : "నిర్ణీత కాలం సమర్పించు" అని.** రోజూ నిర్ణీత కాలాన్ని శ్రద్ధగా సమర్పిస్తే మన మనస్సును మొదటగా ఆ సమయంలో తర్వాత మొత్తం క్రమక్రమంగా సద్గురు మూర్తి హరిస్తారని. శ్రీ సద్గురు భరద్వాజ మాస్టర్ తరచుగా సద్గురు చరిత్ర పారాయణ మహాత్ముల చరిత్రల పఠనం, సత్సంగం మొదలగు వానితో సద్గురువు గూర్చి తెలుసుకోవడం వారి దివ్యత్వం మన హృదయానికి హత్తుకునేలా స్మరించి, వాని భోధల, ఆచరణ ప్రకారం జీవించే వారికి వారి అనుగ్రహం ఉంటుందని చెబుతారు. శ్రీ సద్గురు స్మరణ నిర్ణీత కాలం రోజూ చేయటం చరిత్ర పఠనం ద్వారా కానీ, పూజ, వారి లీలలు, భోదలు, మననం ద్వారా కానీ మొదలు పెట్టిన తరువాత వారి విశేష అనుగ్రహం ఎన్నో రీతుల అనుభవం అవ్వటం, లభ్యం కావటం, సామాన్యంగా ఎంతో క్లిష్ట




శ్రీ షిర్డీ సాయిబాబా శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

పరిస్థితులు, అసాధ్యములు అనుకున్నవి సులభ సాధ్యం కావటం మన అందరికి అనుభవమే. వారితో ఈ రితి అనుభందం ఏర్పడ్డాక, ఏదో ఒక, లేదా కొన్ని దివ్యానుభవాల ద్వారా వారి కృప అనుభవం అయ్యాక వారి సంపూర్ణ రక్షణ పొందటానికి మనం ఏమి చేయాలి ? నిరంతరం మనం ఏ మారినప్పుడు కూడా, మన ను సన్మార్గం లో నడపడాని కి, సద్గురువు అండ న ఉండి మన ను ధర్మ మార్గం లో నడపడాని కి, మన జీవన విధానాన్ని వారి ఇష్టానుసారం మలచడానికి, ఏ కష్ట పరిస్థితి లో నైనా వారి అండ మనకు అనుభవం కావటానికి మనం ఏమి చేయాలి ? శ్రీ మాష్టారు, సార్ చెప్పినట్లు "నిరంతర స్మరణ" లేదా "ఎరుక", "అంతర్యామిగా వారు మనలో నుండి నడిపిస్తున్నారు, అన్న ఎరుక" కల్గితే కానీ నిరాయాశం గానే ధర్మ మార్గంలో, వారి ఇష్టాను సారం నడవలేము. ఈ ఎరుకను సాధించుటకు "పాపము అనే జిడ్డును తొలగించు కొనుటకు, శ్రీ సార్ మరియు మాష్టారు ఆచరించి చూపిన, తరచు వివరించే సాధన మార్గాలు :

1. మనం చేసే పూజ, పారాయణ నిర్ణీత కాలం లో స్మరణ యాంత్రికం గా కాక సజీవం గా (పూర్తి స్పృహ తో) జరిగేటట్లు చూచుకొవటం.

శ్రీ సార్ మాష్టారి వాక్కును అనుసరించి రోజు 6 గంటల నుండి 9 గంటల వరకు ఉదయ కాలం సమర్పించడం మొదటి మూడు సంవత్సరాలు పట్టు విడవకుండా ప్రయత్నించడమే గాక, తనకు ధ్యానం కుదరడం లేదని గుర్తించి, దానికి మాష్టారు ఇచ్చిన సూచన ప్రకారం తన అలవాట్లు అన్ని మార్చుకోవడం (మలచు కొవటం) మనం గుర్తించాలి. శ్రీ సార్ శ్రద్ధ పట్టుదల తో కూడిన ప్రయత్నం వల్ల పూండి స్వామి రూపం లో అనుగ్రహం ఇచ్చి, కాలగతి తెలియని స్మరణ కుదరడం, ధ్యానం సిద్ధించడం మనం గుర్తించవచ్చు

2. అలా పరవసం తో కూడిన స్మరణ నిర్ణీత కాలం లో అయినా జరగటానికి, తగిన రీతి లో శరీరాన్ని ఉంచుకోవడం, సార్ మాటల్లో 'చాకు లా' ఉంచుకోవడం అవసర మని, దానికి మన అలవాట్లు క్రమబద్ధం చేసుకోవాలని, శ్రీ సార్ చెబుతారు.

శ్రీ సార్ ఎన్నో సంవత్సరాలు రెండు గంటలకు పూజలు చేసేవారు. ఆ నిర్ణీత కాలం లో, ఆ పూజ పరవసం తో జరిగేందుకు ఎన్ని జాగ్రత్తలు తెసుకొనే వారో గుర్తించాలి. రాత్రి సమయానికి నిద్ర పోవడం, ఆహారం స్వల్పం గా తీసుకొనే నిద్ర పోవడం, రోజు టైం టేబుల్ ప్రకారం ఆహారం నిద్ర ఇతరుల తో మాట్లాడటం మొదలగు అన్ని జాగ్రత్తలు తీసుకొనే వారు. శ్రీ సార్ ఒక సత్సంగంలో "కృపా, కృపా" అంటే ఎక్కడి నుండి వస్తుంది? కృప కలిగించేది మన శరీరంతో (మనసుతో) ఆయనకు చేసే సేవే ! కాబట్టి శరీరాన్ని చక్ లా కంట్రోల్లో ఉంచు కోవాలి అని చెబుతారు.

3. నిరంతర స్మరణ కు, సదాచరణ కు విఘాతాలు "వాడా లో దొంగలు", "మన కుసంస్కారాలు" లేదా బలహీనతలు అని వాటిని గుర్తించి తొలగించుకోవడం అవసరం అని చెబుతారు.

మనం ఏ చిన్న లోపం చేసినా, బలహీనతలకు, సాటి వారి లోపాలు ఎంచేందుకు గురైనా, స్వామి ఎలా ఎరుక పరుస్తారో, అంతే కాక "జావ క్రింద పెట్టు" అన్న రీతి మన సేవను స్వామి స్వీకరించ నిరాకరిస్తా రో శ్రీ సార్ అనుభవాలతో చెప్పడంలో సార్ భోధనాదక్షత తో "వాడా లో దొంగలు" పట్ల ఎందుకు, ఎలా జాగ్రత్త వహిమ్చాలో

తెలుపుతున్నారు. నిరంతర స్మరణ లో లోపం వస్తే అంత మేరకు స్వామి మన సేవను స్వీకరిమ్చటం లో కూడా వ్యత్యాసం ఉంటుందని, కనుక ఈ ఎరుకతో స్వామి మన సేవను నిరంతరం స్వికరిమ్చడానికి మన మనసును పవిత్రంగా ఉంచుకోవటం, ఆయన స్మరణ లో ఉంచు కొవటం ఎంత ముఖ్యమూ తెలుపుతున్నారు.

శ్రీ సార్ రోజు రెండు గంటలకు పూజ కి వెళ్లుట కు ఒంటిగంట కు అలారం పెట్టుకుని లేచే వారు.  ఎవరి నైనా (మనసులోనైనా) అసంకల్పితంగా విమర్శించిన రోజు అలారమ్  క్రిందకు నొక్కి,  తప్పును తెలిపి సరిదిద్దిన సంఘటన ఒక ఉదాహరణ.

4. ఇలాంటి బలహీనతలు నుండి బయట పడాలంటే (శ్రీ సార్ చేసిన లాంటి) ప్రత్యేక ప్రయత్నమే మార్గదర్శకమని గుర్తించాలి.

శ్రీ సార్ తన విరామ సమయంలో స్వామి ధునికి చిదుగు పుల్లలు ఏరి సమర్పించేవారు. అవి ఏరినంత సమయం నామస్మరణ చేసేవారు. ఒకవేళ ఎప్పుడైనా ఆలోచనలో పడి నామస్మరణ మరిస్తే, సార్ నడిచిన ఆ దూరం వెనక్కి నడిచి వచ్చి మరల నామస్మరణ (ఎరుకతో) ముందుకు కదిలేవారు. ఇంతటి పట్టుదల తో ప్రతి సేవలో అభ్యాసం చేసేవారు. కనుక నే శ్రీ సార్ సేవలను, అర్పించిన ఇడ్లీ మొ నైవేద్యాలను శ్రీ స్వామి వారే కాక, ఇతర మహాత్ములు అందరూ సంతోషంగా స్వీకరించడం గుర్తించగలము. కన్నీటి ప్రార్ధన కూడా మన బలహీనతలను తొలగించే, స్వామి కృపను ప్రసాదించే ఉత్తమ సాధన అని సార్ సత్ సంగాల లో, స్వామి భక్తుల అనుభవాలలో గుర్తించవచ్చు.

ఇట్టి నిరంతర స్మరణ ను సాధించే తీవ్ర ప్రయత్నం చేస్తే, సాధిస్తే ఆ అసమాన సద్గురు మూర్తి కృప ఎలా అనుభవ మవుతుందో, అట్టి వారి జీవితాలు ఎంతటి దివ్యమైన పై, అందరికీ సహకారం అవుతాయో, శ్రీ సార్, శ్రీ భరద్వాజ మాష్టార్ల జీవిత అనుభవాలలో చూడవచ్చు.  శ్రీ సార్ వ్రాసిన “గురు స్తుతి” పుస్తకం అంతా దీనికి సొదాహరణ మే.  శ్రీ సార్ భరద్వాజ మాష్టారు సాధించిన ఇట్టి నిరంతర ఎరుకను ప్రస్ఫుటం చేసే కొన్ని సంఘటనలను స్మరిద్దాము.

(i) శ్రీ సార్ కు గొలగమూడి లో ఉండగా ఒక సందర్భంలో, సార్ ప్రవర్తన నచ్చని కొందరు, పెద్ద ముఠా సార్ ను చంపుతానని బెదిరిస్తారు. సార్ “స్వామికి దండం పెట్టి గొలగమూడి విడిచి పోదాము” అని భావించి స్వామి దర్శనం చేసుకోగానే, స్వామి ఆత్మ ప్రేరణగా “ఇక్కడ ఉంటే చస్తావు, బయటకు పోతే బ్రతుకుతావన్న మాట” వినపడి శ్రీ సార్ ఇంటికి వెళ్లి నిశ్చింతగా నిద్రిస్తారు. వారందరి మన: ప్రవృత్తి మారి ఎట్టి ప్రమాదం జరగలేదు. మనకు ఆపద సమయంలో, సద్గురు బోధ, వారి దివ్య స్థితి మరపుకు వస్తుందని గుర్తించాలి.  సార్ కు ఆ సమయంలో సద్గురు ప్రేరణ అందటం, పాటించ గలగటం, నిరంతర ఎరుక కై సార్ ప్రయత్నాన్ని తెలుపుతుంది.

(ii) కాలాంతరంలో శ్రీ సార్ కు “గొలగమూడి నిద్ర”, “కోసేరు దాటితే గాడిదితో సమానం” వంటి సందేశాలను  పాటించడంలో ఎంతటి ఎరుక వహించా రో గుర్తించవచ్చు. సార్ చెప్పినట్లు నిరంతరం ఎరుక అంటే వాచా “సాయి, సాయి”  అన్న స్మరణ మాత్రమే కాదని, వారు ఆచరించి చూపిన మార్గాన్ని, వారి బోధనలను గుర్తెరిగి, వారి ఆదేశానుసారం ప్రకారం జీవించ నడుచుకోవడం అని గుర్తించాలి.  సార్ కు కాలు విరిగినప్పుడు గొలగమూడి దాటని నియమాన్ని అనుసరించి, “స్వామి పడదోసారు, ఆయనే కట్టించరా ?”  అన్న  పూర్ణ శరణాగతి తో ఉండగలగడం, నిరంతర స్మరణ, గురువు యొక్క దివ్య స్థితి పై  పూర్ణ విశ్వాసాలకు పరాకాష్ట.  అలానే పుత్తూరు నుండి ఒక డాక్టర్,  11 సంవత్సరాల క్రితం

మ్రొక్కు కొని, మ్రొక్కు  తీర్చ కుంటే స్వామి ఈ సందర్భంగా అతనిని ప్రేరేపించి గొలగమూడి రప్పించి, సార్ కు కట్టు కట్టించడం, మన ఎరుకకు - స్వామి కృప ను  ఎంతగా చూపిస్తారో తెలుపుతుంది.

(iii) శ్రీ భరద్వాజ మాస్టారు విద్యానగర్ లో గలాటాలు జరిగిన సందర్భంలో,  ధనుంజయ కత్తి పట్టుకొని నెల రోజులు వస్తే, ఏ మాత్రం చలించక, అతనిలో కూడా బాబాను చూడటం వారి నిరంతర ఎరుకకు మచ్చుతునక.

(iv) అలానే గొలగమూడి లో సాయి మాస్టర్ భక్త సమ్మేళనము అప్పుడు సార్ నిర్వహించిన రీతి ఎందరికో నచ్చక నచ్చక, విమర్శించినా, ఎదురుగానే గట్టిగా వ్యతిరేకించి మాట్లాడినా,  సార్ సమ్మేళనం లో చెప్పిన రీతి “మాస్టర్ మాత్రమే దీని నిర్వాహకులు” అన్న భావనకు (మానసికంగా) కట్టుబడి సమ్మేళన అనంతరం కనీసం ఒక్కసారి అయినా ఎవరినీ విమర్శించి ఎరుగరు. మనం ఎంతగా గుర్తును నిలుపుకుంటూన్నామో పరిశీలించుకోవడానికి ఈ సన్నివేశాలు ఇచ్చారు అని ముగించారు.


“సిద్య సిద్యో సమో భూత్వా సమత్వం యోగ యుచ్చతే”  అన్నట్లు, “అల్లా మాలిక్” అన్న నిరంతర ఎరుకతో జీవించడం మరేం మరేమీ?

ఈ రీతి నిరంతర ఎరుకను నిలుపుకున్న కారణంగా ఎన్నో సందర్భాలలో సార్ ప్రమేయం లేకనే,  స్వామి సార్ చేయ వలసినవి చేయించడం, బాధ్యతను, అవసరాలను తీర్చడం, నియమ పాలనను వారే చేయించడం “గురు స్తుతి” లో వివరంగా చూడవచ్చు.  మచ్చుకు ఒక్క సన్నివేశాన్ని ఇచ్చట ప్రస్తావించుకుందాం.

సార్ కలిచేడు లో ఉద్యోగం చేసుకుని గొలగమూడి లో నిద్ర కు వస్తున్న రోజులవి.  స్వామి “అవధూత లీల” పుస్తకం స్వామి ఆరాధన కల్లా రావాలన్న తపనతో, విశేష ప్రయత్నం తో సార్ శ్రీ భరద్వాజ మాస్టారి  వద్దకు కలిచేడు ఉద్యోగం అనంతరం ఒంగోలు వెళ్లి, అచట నుండి రాత్రి ఒంటి గంట సమయానికి నెల్లూరు చేరుకొని, సైకిల్ మీద రాత్రి ఒంటి గంట సమయానికి బయలుదేరి గొలగమూడి చేరేవారు. ఒకరోజు సైకిల్ లో గాలి లేకపోవడంతో నడిపించుకుంటూ సైనా గొలగమూడి చేరాలనే దీక్షతో రాత్రి 1:00 గం కు వస్తున్నారు. ఏ కారణంగానో లాంగ్ రూట్ లో వెళ్లారు.  సరేనని కొంత ముందుకు వెళితే అచట ఒక సైకిల్ షాప్ అతను ఇంకా నిద్రించక పనిలో ఉండడం, సార్ ఇంకా ఎందుకు ఉన్నావు ? అంటే ఏదో సైకిల్ పని విసిగించిందని దాని పని పట్టాలని ఉన్నానని సైకిల్ షాప్ అతను చెప్పి, సార్ కు టైర్ సరిచేసి గాలి కొట్టి ఇవ్వడంతో, సార్ సులభంగా అంత అర్ధరాత్రి గొలగమూడి చేరారు.  స్వామి పట్ల శ్రద్ధ తో, పట్టుదలతో వ్యవహరించిన కారణంగా స్వామి శ్రీ సార్ మనసు ను ఏమార్చి, సైకిల్ రిపేర్ చేయించి, నియమ పాలన సులభం అయ్యేలా చేశారు. శ్రీ సార్ చెప్పినట్లు మన ఎరుక ఆయన పైన ఉన్నప్పుడు “మత్త: స్మృతి: జ్ఞాన మపోహ నంచ” అన్నట్లు మనచే ధర్మాచరణ చెయిస్తూ, నియమ పాలన కానీ, కష్టాల లో నడిపించడం కానీ, ఇంకేమైనా స్వామి అండగా ఉండి చేయిస్తారు అనడానికి ఈ ఉదాహరణలే కాక మరెన్నో స్వామి శ్రీ సార్ కు ఇచ్చిన అనుభవాలను మనం మరలా మరలా స్మరించుకుంటూ వారి దివ్యస్థితి ని బాగా హృదయ గతం చేసుకొని, అనుక్షణం జీవించ యత్నిస్తూ ఉంటే వారి కృప మనకు ఎలా అనుభవం అవుతుందో గుర్తించడానికి శ్రీ సార్ జీవనం, మాస్టారు జీవన సంఘటనలు మనకు మార్గదర్శకాలు.  అలా నడిపించమని ప్రార్థిస్తూ

సాయి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**మన మనస్సును "మరుపే మరణం" అన్న ఎరుకతో ఎంత పరిశుద్ధంగా ఉంచు కుంటే స్వామి మన సేవ ను స్వీకరిస్తారో తెలుపుతూ, అట్టి ఎరుక పెంపొందించుకొనుటకు మాష్టారి సూచనలు సార్ ఈ లెటర్ లో తెలుపుతున్నారు.**

గొలగమూడి
26-07-2000

పూజ్య గురుబంధువు లక్ష్మక్క గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు, నిన్న "నీ ఆలోచనలన్నీ నీ అహంకారమే" అన్నారు. ఈరోజు మరొక మహామంత్రం బోధించారు. "నీవు మనుషుల్లోకి పోయి వచ్చావు, నీవు చేసే దావ (సేవ) వద్దుపో అంటున్నారయ్య".

మనుషుల్లోకి పోవడమంటే - ఎవరిని గురించి ఏ ఆలోచన వచ్చినా (మంచిగానీ చెడుగానీ) నేను మనుషుల్లోకి పోయినట్లే గదా.

నా సేవ శ్రీ స్వామి వారు అంగీకరించాలంటే నేనూ ఈ పాడుమనసును ఎంత జాగ్రత్తగా వళ్ళు దగ్గర పెట్టుకొని పరిశుద్ధంగా ఉంచుకోవాలో గదా అని భయమేస్తుంది. నా మనసును పరిశుద్ధంగా ఉండేటట్లు ఉంచుకునే టట్లు నాకు సహాయము చేయమని ఆ మహనీయుని పాదపద్మముల కడ కన్నీటితో ప్రార్థిస్తున్నాను.


పూజ్య శ్రీ మాష్టారు గారు నీవు అనుక్షణమూ మృత్యువుకు దగ్గరవుతున్నావు. మృత్యువు నిన్ను అనుక్షణమూ మ్రింగుతుంది. కప్పను పాము మ్రింగినట్లు. ఏ క్షణాన మ్రింగుడు పూర్తవుతుందో తెలియదు జాగ్రత్తగా.

ఇచ్చిన సదవకాశం సద్వినియోగ పరచుకో లేకుంటే బూడిదై రాలిపోతావు అని ఆదేశిస్తున్నారు. వారి అమృత మయమైన సలహాలు నిరంతరం ఈ మట్టి బుర్రకు గుర్తుండేటట్లు చేయమని వారిని కన్నీటితో ప్రార్థిస్తున్నారు. ఈలాంటి మాటలు మీలాంటి వారితో చెప్పుకుంటే నాకు ఉపశాంతి, ఆనందంగా ఉంటుంది.

నమస్తే
పె.సుబ్బరామయ్య.

**కాకబలి కి లేదా స్వామి, సాయికి నివేదన చేయటం మొదలగు నిత్య దైనందిక కార్యక్రమాలు సజీవ ప్రార్థన గా ఎలా చేస్తే నిరంతర స్మరణ కు దోహదం చేస్తాయో శ్రీ సార్ మాటల్లో :**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

Deara Raja,

భోజనం చేయబోతూ కాకబలికి సమర్పించే విషయంలో మనం ఒక ముద్దతీసి బయట పెట్టే పద్ధతిలో మన భావన ఎలా ఉండాలి అనే విషయం - "మహాత్ముల ముద్దు బిడ్డడు" గ్రంధంలో 147 వ పేజీ, పై నుండి 19 వ లైను, క్రిందనుండి 9 వ లైను.

భోజనం ప్రతిముద్ద నివేదనలో తీసుకోవడం నివేదన వివరంగా మనస్ఫూర్తిగా పెట్టాలి, యాంత్రికంగా కాకుండా -

ఇందులోని ప్రతి పదమూ చాలా విశాలమైన అర్ధంతో కూడుకున్నదే - నివేదన అంటే అన్ని జీవులలోని భగవంతునికి ముందు నివేదించాలి. ఆ నివేదన వివరంగా ఉండాలి. ప్రతిరోజు ఒకే రకంగా కాకుండా రోజుకొకటి తీసుకొని స్మరించడం - ఒక రోజు బియ్యం గింజ రావాలంటే ఎన్ని జీవుల కృషి ఉంది అన్నీ వరుసగా స్మరించు. 2వ రోజు ఒక్క కూరగాయ రావాలంటే 3వ రోజు ఒక్క బొట్టు పాలూ మజ్జిగ రావాలంటే 4వ రోజు ఒక్కబొట్టు చమురు రావాలంటే 5వ రోజు వంట చెరకు 6వ రోజు వంట పాత్రలు 7వ రోజు వంట చేయుటకు సహకరించు మనుషులు ఇతర జీవులు తిరిగి ఇదే క్రమంలో స్మరించు. ఆయా జీవుల రూపంలో ఉన్న పరమాత్మకు కృతజ్ఞతలు తెల్పడం.


అలా ఎందుకు చేయాలి ? భగవంతుని కృప పొందుట కొరకు చేయాలి. మనం చేసే అష్టోత్తరాలు, సహస్రనామాలు రుద్రాలు అందలి నమకచమకాలు, మంత్రపుష్పాలు, సాయిహారతులు, అన్నీ భగవంతుని స్మరించేందుకే వీటన్నింటి లక్ష్యం ఒక్కటే అన్నింటిలో ఒకే పరమాత్మ ఉన్నాడు అని మరలా మరలా గుర్తుచేస్తుంటేనైనా నీవు నేను అనే బేధ భావమనబడు అడ్డుగోడకూలి అంతటా ఉన్న పరమాత్మ భావమైన కల్గుతుందని తద్వారా రాగద్వేషాలు నశిస్తాయని ఎంతో లోచూపు గల మహనీయులు మార్చుకోరే మన మనస్సుకు నచ్చేటట్లు అష్టోత్తరాలని, సహస్రనామాలని మంత్ర పుష్పాలని, రుద్రమని హారతులని ఏర్పాటు చేశారు. అర్ధం తెలియకుండా ఎందుకు చేస్తున్నామో తెలియకుండా యాంత్రికంగా చేస్తే ఫలితం స్వల్పం అందుకే సాయి విష్ణుసహస్రనామాన్ని అర్ధముతో స్మరించమన్నారు.

పె.సుబ్బరామయ్య.

**నిత్య ప్రార్థన నుండి నిరంతర స్మరణ కు సాగే విధానాన్ని శ్రీ సార్ ఈ క్రింది లెటర్ లో వివరిస్తున్నారు.**



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

గొలగమూడి
31-01-1995

పూజ్య గురుబంధు శ్రీ T.రాజకుమార్ గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు.

అధ్యాత్మికతలో మొట్టమొదటి లక్షణం మనం అలవాటు చేసుకోవలసినది - అభయం
అభయం, సత్వసంశుద్ధ: జ్ఞాన యోగ వ్యవస్థితి:
దానం, దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవం
అని భగవద్గీతలో దైవీసంపద చెపుతూ మొదటి గుణం నిర్భయంగా జీవించడం చెపుతారు. ఆ నిర్భయం అలవరుచుకునే యత్నమే సాధన. నిరంతరం పారాయణ చేసి సాధించవలసినది అదే. అది లేకనే నేటి సాధు సంగమంతా డబ్బుగలవారికి దాసోహమైనారు.

అసలు సద్గురువు మాత్రమే బోధించేందుకు అర్హులు. ఆ సద్గురువు ప్రతివారి హృదయంలోనున్నారు. పిలిస్తే పలుకుతారు. నీవు ఒకరిని ఏమీ అడగవద్దు. సర్వసమర్థుడు సాయినాథుని ఆశ్రయించాక చింతకు తావులేదు. సర్వం వారే బోధించ సమర్థులు. దాసగణు విషయంలోనూ, నానాసాహెబ్ చందోర్కర్ విషయం లోనేగాక అనేక మంది విషయంలో నిరూపిస్తున్నారు.
మనం కొద్దిపాటి అస్తవ్యస్తాలకే ఓర్చుకొని సాధన సాగించలేకుంటే ఇక మనం ఏమీ చేయగలము. మనం నిత్యం పారాయణ, పూజ నామజపం చేయవలసిన అవస్యకత ఎంతైనా ఉంది. అది నెరవేర్చవలసిన స్థానాలు మనకై నిర్దేశించబడ్డాయి. అది సద్గురుని ఆజ్ఞ. ఆ ఆజ్ఞలను పాటించక మన ఇష్టాఇష్టాలను అంటి పెట్టుకొని మన ఇష్టప్రకారం సాగాలంటూ బోధపడడం సాధనకు వ్యతిరేకమవుతుంది. సాధన మార్గంలో ప్రయాణం చేయడం శ్రేయస్కరం. సినిమాలు, ఫ్రెండ్స్, పిచ్చికబుర్లు మాని నిర్మలంగా మాష్టారిగారి రచనలన్నీ చదువుతుంటే సర్వం అదే లభించగలదు. అసలు సాధనలో మొట్టమొదట ఇష్టాఇష్టాలు - అంటే ఇష్టం, అయిష్టం లేకుండా మన అంతరంగాన్ని వివేకంతో నింపుకోవాలి. ఇష్టం, అయిష్టం లేకుండా మన ప్రస్తుత పరిస్థితి భగవత్ ప్రసాదంగా స్వీకరించి సంతోషంగా వారి ఇష్టానుసారం నడుచుకో ప్రయత్నించాలి. ఇట్లాగయితే నాకు సాధన చక్కగా జరుగుతుంది అనడం సద్గురుని ఆజ్ఞలను దిక్కరించడమే అవుతుంది. గనుక మన విరామసమయాన్నంతటినీ సాధనలో గడప ప్రయత్నించు.

శ్రీ సాయీశుడు నీకు సకల శుభములు కలుగ చేయవలెనని ప్రార్థిస్తూ.

మీ
పె.సుబ్బరామయ్య

## నిరంతర స్మరణకు విఘాతము లైన పరిస్థితులు సంభవించినప్పుడు "కొత్తవి తగిలించు కోవటం" పట్ల ఎలా జాగ్రత్త వహించాలో సార్ మాటల్లో :


ఓమ్

మీరు రామారావుగారి ద్వారా పంపిన అవధూత బోధామృతం తాలూకు డబ్బు అందినది. మరలా 10 పుస్తకాలు నాగేశ్వరరావు గారి అడ్రసుకు పంపాను. షిర్డీ, నరసోబవాడీ, గాణగాపూరు యాత్ర పోక ముందు (1) దత్తావతార మహత్యము అనే శ్రీ మాష్టారుగారి గ్రంధము బాగా చదవండి. అప్పుడు ఆయా స్థలములలో ఏమి చూడాలి, ఎలాంటి భావములు కలిగి ఉండాలి, ఎక్కడ ఏమి చేయాలి తెలుస్తుంది. నరసోబవాడీలో కనీసం మూడు నిద్రలైనా చేసేటట్లు చూడండి. అంతమంది మహనీయుల సజీవ సమాధులుగల మరొక ప్రదేశం లేదని చెప్పేవారు మాష్టరుగారు. అక్కడ మీరు మీ వంట మీరే చేసుకున్నాసరే, బ్రాహ్మణుల ఇండ్లలో ప్రతి ఇంట్లో ఒక రూము ఉంటుంది. వచ్చిన యాత్రికులు అక్కడ దిగి వారింట భోంచేసి డబ్బులివ్వడం ఉంది. కొందరు లాడ్జింగులలో కూడా దిగుతారు. మందిరం వెనుక అనుకొని సత్రం ఉంది మందిరానిది. అక్కడ వంట చేసుకొని తినవచ్చు. నేను వారంరోజులు అక్కడే ఉన్నాను. అక్కడొక తెలుగు అతను ఉన్నాడు. చిమ్ముతుంటారు. అతను మన వస్తువులు జాగ్రత్త చేస్తారు. మరి ఇప్పుడు అయన ఉన్నారో లేదో తెలియదు. బస్సుదిగిన చోటుకు మందిరం దగ్గరే. మందిరం ముందే నది. యాత్ర కొరకు శ్రీ దత్తస్వామి కృపకలుగాలని (2) గురుచరిత్ర గానీ శ్రీ సాయినాధుని చరిత్ర కానీ ఒక పారాయణ చేయండి. తప్పక వారే అన్నీ చూపిస్తారు.

పట్టుదల, విశ్వాసం, ఓర్పు ఒకేసారి రావు. నిత్యం నిద్రకుపక్రమించే ముందు విధిగా ఆనాడు మనం చేసిన కార్యక్రమమందలి తప్పు ఒప్పులను సమీక్షించుకోవాలి. ఒక ఐదు నిమిషాలు మనసులో విధిగా గుర్తుకు తెచ్చుకొని మనం తప్పుచేసిన చోట హృదయపూర్వకంగా తీవ్రంగా సాయినాధునికి క్షమాపణ చెప్పుకుంటూ తిరిగి అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్త పడే ప్రయత్నం చేస్తూ ఉంటే క్రమంగా అలవడుతుంది. ఎన్నో జన్మలుగా వచ్చిన సంస్కారాలుగదా ఇప్పటి మన ప్రయత్నం. "పూర్వం మన ఋణానుబందాలే ప్రస్తుత మన బందువులు స్నేహితులు, చుట్టుపక్కల పరిస్థితులు, అనుభవాలు. బ్యాంకులో డబ్బుతీసి అప్పుల వాళ్ళకు చెల్లిస్తూ బాధపడడ మెందుకు, అంటారు. ఆత్మజ్ఞాని అయిన పూజ్య పాదులు మాష్టరు గారు.

సాధన అను ముసుగులో నున్న నాకు సరైన పాఠం భోదించేందుకే ఈ కార్డు దొరికింది.

నాకు ఈ జన్మలో కీడుచేసిన వారనేకులు గలరు. ఆ సమయంలో ఓర్చుకొని తగువులాట లేకుండా ఇవతలకొచ్చాను. ఆ తర్వాత వారు ఎదురు పడగానే వారిని చూడగానే నా మనసులో ఎలాంటి భావాలు వస్తాయో యోచించండి. వద్దన్నా కొట్టొచ్చినట్లు ఈ వ్యక్తి నాకిలా చేశాడు. వీడు దుర్మార్గుడు. వీని మొగం చూడకూడదు. అని అనిపిస్తుంది. ఇది సరైన పద్ధతి కాదుగదా. పూర్వం మనం చేసిన కర్మ వల్ల వాని ద్వారా అలాంటి అనుభవం మనకు కలిగింది. దానిని






బ్యాంకులో డబ్బుతెచ్చి అప్పు కట్టినట్లు ప్రవర్తించాలే గానీ మన మనసులో ఎలాంటి భావాలూ ఉండనీయరాదు. అలాంటి భావాలు మనసులో పెట్టుకొని పైకి మాత్రం ఏమీ ఎరగనట్లుండడం దొంగసాధనన్నమాట. ఆ వ్యక్తుల ఎడల నా హృదయంలో ద్వేషం లేకపోయిందా, రాగ, ద్వేషాలు ఎప్పుడు పోవడం.

ఒకసారి మాష్టరుగారిని కనీసం 1 నెల రోజులు అమ్మ దగ్గర నుండి అన్నీ బూతులూ తిడుతూ కత్తి తీసుకుని ఇంటి ముందు నిలబడి తిట్టిన వాని ఎడల నాకైతే ఆ తర్వాత ఎలాంటి భావాలుండేవో వాడు కనబడితే నేనెలా ప్రవర్తిస్తానో ఊహించండి. ఆరునెలల తర్వాత ఆ వ్యక్తి మాష్టారుగారి కాళ్ళ మీద పడి క్షమాపణ చెప్పాలంటే, అందరూ అతనిని మాష్టరుగారి దగ్గరకు రానీయలేదు. కానీ ఆత్మజ్ఞాని గనుక పై సూక్తిని నరనరాల్లో సహజ సిద్ధంగా జీర్ణించుకొని యున్న మాష్టరుగారు మాత్రం అతని గొంతు దూరం నుండి విని "రా ధనుంజయా" అంటూ పిలిచి తన దగ్గరే కూర్చో బెట్టుకుంటారు. అతడు మాష్టారుగారి పాదాలను తన కన్నీటితో అభిషేకిస్తాడు. అది అసలైన ప్రవర్తన, నేనా స్థితికి రావడమెప్పుడో. ఈలోగా అంతా వంచనే మిగిలేది.

Deception in previous Janma makes the good people also to deceive us.

"పూర్వం మనం చేసిన మోసమే ఈ జన్మలో మంచి వారు కూడా మనలను మోసం చేసేటట్లు చేస్తుంది" పూర్వం మనం చేసినదే ఇప్పుడు మనకు అనుభవమవుతుంది అని హృదయపూర్వకంగా విశ్వసించి అలానే పరిశుద్ధంగా ప్రవర్తించి నిరంతరం అందరిలో అయన్నే దర్శించడం సాధన, అలాంటిది చేయాలని మనం చేసేది తప్పని ఈ పెండ్లి పత్రికలో వ్రాసుకొన్న విషయం ద్వారా పూజ్యపాదులు నన్ను సరిదిద్దడం ఎంత చిత్రమో చూడండి. కొత్తవి తగిలించుకోవద్దు. కొత్తవి తగిలించు కోవద్దు, అని ఎన్ని మార్లు విసుగు లేకుండా చెప్పేవారో గదా మాష్టరుగారు.

కొత్తవి తగిలించుకోవడమంటే ఏమిటో ఎలానో అప్పుడు తెలిసేది కాదు. ఈ కార్డు చిక్కాక తెలుస్తుంది ఎలాగు? ధ్యాస లేకుండా గడిపిన క్షణాలలోని మనో వికారాలు జన్మ పరం పరలును పెంచే తాళ్ళని గుర్తించి విషాన్ని త్యజించినట్లు జాగరూకతతో త్యజించు అన్నారు.

మనకు కీడు చేసిన వ్యక్తి ఎదురు పడగానే అతడుకూడా సాయి రూపమనే ఆలోచన ఒక్క క్షణం నాకు మరుపువచ్చి అతని ఎడల ద్వేషమో, ఏహ్యమో కలిగి తలదించుకొని ప్రక్కకు పోవడం నా పరిస్థితి. ఆ క్షణం సేపు నేను నా హృదయంలో ద్వేష భావంనకు నీరుపోసి పెంచుతున్నాను. అదే కొత్తవి తగిలించు కోవడం. మరు జన్మకు ఆ భావానికి తగ్గ ఫలితం రాకుండా అనుభవించకుండా తప్పదు. అదే చెన్నబసప్ప,వీరబధ్రప్పుల కథ.

అసలు ఆ కీడు చేసిన వాని ద్వారా ఆ కీడు అనుభవించేటప్పుడే నా భావాలు మారాలి. ఇది పూర్వం నేనితనికి చేసినదే ఇప్పుడు నాకు ఇతనినుండి అనుభవ మవుతుంది. ఇతను నిర్దోషి అనే లోతైన భావం ఏర్పడినప్పుడు ఆ పైన ఆ వ్యక్తి కనిపించినప్పుడు ఆ ద్వేషభావం లోపల కలుగదు.

## బాబా నిరంతరం మనవైపు చూస్తుంటే మనం ఆ ఎరుక లేకుండా (మరుపు) ఉండటం ఎంత అపచరమో (మరణం తో సమానమో) గుర్తింప చేసే సార్ లెటర్:

గొలగమూడి
29-12-1997

శ్రీమతి పసుమర్తి నాగమణి గారికి, భవానీ గారికి పెసల సుబ్బరామయ్య శ్రీ స్వామి వారి ఆశీస్సులు తెలియచేస్తూ వ్రాయడం. మీ లెటర్ చేరింది. కొన్ని అనివార్య కారణముల వలన వెంటనే లెటర్ వ్రాయలేక పోయాను.

1. మా ఆడవాళ్ళ తల్లిగారు ఈ మధ్య 18-12-1997 న గొలగమూడిలో స్వర్గస్తులైనది. ఆమెకు షుగరు వ్యాధి. 6 నెలల నుండి ఆస్పత్రి - చివరకు గొలగమూడిలో తనువు చాలించాలని పట్టుదలగా వచ్చింది. 1-12-1997 నుండి చివరి క్షణం వరకు ఇక్కడే ఉండినది.


2. ఒక మిత్రునకు కొన్ని పరిస్థితుల కారణంగా వారి డబ్బుతో నేనే దగ్గరుండి గొలగమూడిలో 3 అంకణముల రేకులిల్లు వేయించవలసి వచ్చింది. ఆ పని పై కారణములుగా వెంటనే వ్రాయలేక పోయాను.

మన మనస్సు బాగుండపోయేందుకు ఒకటే కారణము అది బాగా వంట పడితే ఇక తిరుగులేని రామ బాణంగా మన మనస్సు నిరంతరము సాయిచెంత ఉంటుంది. అదేమిటంటే - మాష్టరుగారు అంటారు - "సాయి నిరంతరం మన్నవైపు చూస్తుంటే మన మెక్కడో ఆలోచిస్తూ పరధ్యానంలో ఉండడం అపచారం గదా?"

ఈ కఠోరసత్యం వంటపడితే ఇక చీకు చింతలకు తావేలేదు. మాష్టరుగారు మరొక మాట అంటారు. "నీవు నిరంతరం మృత్యువుకు దగ్గరవుతున్నావని అప్పుడైనా గుర్తించావా?" అనేవారు. ఈ రెండు విషయాలు వంటబడితే ఇక ఆ పైన చింతకు తావే లేదు. మీ కుమారుని ఆక్సిడెంట్ అప్పుడు మీరు గాని మీ కుమారుడు గాని ఆ క్షణంలో సాయిని పిలవలేదు గదా? వారే మనను ఆదుకొన్నారు. అంటే వారు నిరంతరం మన్నవైపు చూస్తున్నారన్నమాట. మనమే ఆయన వైపు చూడకుండా వేరే అనవసరమైన ఆలోచనలలో ఉన్నామన్నామాట. మన ఆలోచనల వలన ఏమి వరుగుతుంది. కాలం వృధా అవడం తప్ప ఏమీ లేదు. మీ కుప్ప తగులపెట్టేటప్పుడు కూడా సాయి చూస్తూనే ఉన్నాడు. కానీ దాన్ని ఆపలేదు. అది మన మంచికే అలా జరుగనిచ్చారు. ఆ పని చేసిన వార్పై ద్వేషభావం వహించడం కొందరిని అనుమానించడం అంతా కూడా సాయిని మరచి మన ప్రయత్నాలలో ఉండడమే అవుతుంది. అది మన మంచికే సాయి జరిపారు. అనేదొక్కటే మనకు శ్రేయోదాయకం. 25 సవర్ల బంగారం మా సొమ్ము మా మామగారింట్లో ఉంచితే దొంగొలెత్తుకుపోయారు. వారిది కూడా తీసుకు పోయారు. నాకేమీ అనిపించలా. సగం శనిపోయింది. జీవితాంతం వాటిని మనమెక్కడ సంరక్షించగలము అనిపించింది. గనుక మీరు మనసు పాడుచేసుకోవద్దు. ఆ వద్దు పోతే మనకేమైంది. మనమేమైనా పేదవారిమైనామా? మృత్యువుకు దగ్గర కాకుండా పోయామా? మనసు పాడుచేసుకోకు. మన శ్వాసలు సాయి పరం చేసే పని



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

మానివేస్తున్నాము. ఆయన నిరంతరం మనవైపు చూస్తున్నాడు అనే విషయం మరచిపోతున్నాము. ఆ ఎరుకతో జీవించ ప్రయత్నించాలి. అదే ఆనందానికి మార్గం. అన్య చింతలన్నీ <u>చేతో గచ్ఛతి పీనతాం</u> అవుతాయి. సాధనంతా మనో నాశనానికయితే ఇలాంటి భావాలవలన మనస్సు పెరుగుతుందట. ఇచ్చిన ఈ సదవకాశం సద్వినియోగం చేసుకుందాం. పిడకలేరు కొనే పనికి స్వస్తి చెబుదాం. సాయినాధుని అనంత కరుణా రసాన్ని మననం చేసుకుందాం. మృత్యువును దగ్గరవుతున్న విషయం అనుక్షణం గుర్తుంచుకుందాం. సత్సంగీయులందరినీ అడిగినట్లు చెప్ప ప్రార్థన.

నమస్తే
పె.సుబ్బరామయ్య

## మనం చేసే పూజ, ప్రార్థన ఎట్టి సంకల్పంతో చేయాలో చేస్తే నిరంతర స్మరణకు ఎరుకకు దోహదం చేసి మన జన్మ సార్థకము అవుతుందో శ్రీ సార్ మాటల్లో:

ఓమ్

ఓం గురుదేవ భరద్వాజాయనమ:

పూజకు ముందు ఈ క్రింది విధముగా మనసులో భావన చేయవలెను:


ఈ చరాచర విశ్వమంతా సర్వ వ్యాపక చైతన్య శక్తియైన విష్ణువు యొక్క ఆజ్ఞానుసారం ఆ చైతన్యంతో నుండి (మనసులో నుండి భావములు వచ్చినట్లు, నీటిలో నుండి బుడగలు ఏర్పడినట్లు) కల్పాలు, మన్వంతరాలు, యుగాలు దగ్గర నుండి ధ్యానించే క్షణం వరకు వున్న కాలము ద్వీపాంతరములు నుండి మన స్వగృహం వరకూ ఉన్న ప్రదేశాలు ఆయన సంకల్పం వలన ఏర్పడ్డాయని వీటన్నింటిలోనూ, అన్ని రూపాలలోనూ ఆ చైతన్యము ఉన్నదని మనలోనూ ఆ కారణంగా వ్యాపించియున్న ఆ చైతన్యం మనకు ప్రసన్నమై సాక్షాత్కరించడానికై మనం ధ్యానించి పూజిస్తున్నామని గుర్తుచేసేదిగా ఉంటుంది.

<u>సంకల్పము</u>: మనం మొదట పూజకు కూర్చొని బాబా పటంవైపు చూసి మనసులో బాబా చరిత్రలో బాబా సకలదేవతలు తనరూపమేనని, ఉదా: రాముడుగా డాక్టరుకు, పాండురంగడుగా, ఒకామెకు దత్తాత్రేయుడిగా దర్శనమిచ్చిన సంఘటనలు తలుచుకొని, తరువాత ఇతర మహాత్ములందరూ బాబా తానేనని తెలియపరిచిన అనుభవాలు గుర్తుచేసుకొని, తరువాత పంచభూతములు వారి ప్రతిరూపం కాబట్టి వారి అధీనంలో ఉంటాయని బాబా తెలియపరచిన అనుభవాలు మంటలు ధునిలో పైకెగురుతుంటే "దిగు, దిగు" అని దింపుట వర్షమును "ఆగు, ఆగు" అని ఆపుట. వీటిని తలుచుకొని తరువాత గంగానది తీర్థములు ఆయన పాదములలోనే ప్రవహించుట చివరకు జడపదార్థములయిన చిత్రపటములు విగ్రహములు బాబా చైతన్య రూపములే అనే అనుభవములు తలుచుకొని ఈ విధంగా చూస్తే అందరి దేవతలలో, అందరి మహాత్ములలో ఏ దైవశక్తి (చైతన్య శక్తి), ఆ చైతన్య శక్తియైన దైవమే అన్ని జీవుల రూపములలో పంచభూతములలో ఈ విశ్వములో అన్ని వస్తువులు పదార్థములు, వ్యక్తుల రూపాలలో వ్యాపించి, కాలములో కూడా ఉన్నదని ఆ పరమాత్మ చైతన్యమే చివరకు మన రూపములో కూడా ఉన్నదని ఇట్లా విశ్వమంతా మనలోను, మన బయట అంతటా అన్నింటా వ్యాపించియున్న చైతన్య శక్తియే మనకు ఈ సత్యమును తెలియపరచుటకు శ్రీ సాయిగా అవతరించినారు. అటువంటి విశ్వచైతన్యుడయిన శ్రీ సాయిని పటం రూపంలో పూజిస్తున్నాము. ఖచ్చితంగా చైతన్య రూపంలో మన ఎదుటే ఉన్నారు అని దృఢంగా భావించుకోవాలి. మనలో కూడా ఆ చైతన్యం రూపంగా సాయిబాబా ఉన్నా మనం గుర్తించ లేక పోవుచున్నాము. ఈ గుర్తింపు పొందుటకు మనలోను విశ్వమంతటా నిండియున్న దైవస్వరూపమైన సాయిని దర్శించు టకు ఈ పూజ చేయుచున్నాము అని భావన చెయ్యాలి.

ఇదే సంకల్పము యొక్క అర్థము. ఇది నిలుపుకొని శ్రద్ధగా ఉపచారములు, అంగపూజ, నామావళి అర్థంతో సహా చేసుకోవాలి.

1 గంట నామం చేస్తే కాలునొప్పి వాపు తగ్గాయంటే ఎంత చిత్రమో చూడండి. నిత్యం 10 నిమిషాలు ఏమి ఖర్మ కనీసం 1 గంట చేస్తే ఈ జన్మ సార్థకమవుతుంతిగదా! ఇన్ని సిరిసంపదలు, మంచి ఆరోగ్యం ప్రసాదించినందుకు భగవంతు నకు కృతజ్ఞతా భావంతో వారి ఋణం తీర్చుకోగలుగు తారు. మనసులో వేరే ఆలోచనలు రాకుండా నామంగాని పారాయణ గాని చేస్తుండండి. మనసులో ఆలోచనలు ఎందుకు వస్తాయి. ఆయా విషయాల ఆశ వల్ల, ఆశ కాకుంటే ద్వేషం వల్ల అదీ కాకుంటే ఆయా విషయాల పట్ల మన మనో భావాలు సరిగా లేనందువల్ల వస్తాయి.

విశ్వమంతా అంటే అన్నింటిలోనూ అంతటా ఆ భగవంతుడే ఉన్నాడు. మన అజ్ఞానంతో వివిధంగా తోస్తూ రాగ, ద్వేష, అసూయలు పెంచుకుంటున్నాము. వాటిని విడనాడి సాయి కృప పొందడమే మన ధ్యేయము అని పదే పదే మనసుకు బుద్ధి చెప్పాలి. సంసారంలో గానీ, పొరుగువారితో గానీ, మన స్నేహితులతో గానీ మానసి౯ంగా సంబంధం తెంచుకుని జీవిస్తుంటే సాయి దయ కలుగుతుంది. విశ్వాసం కల్గుతుంది. అసలు రాగ, ద్వేష అసూయలు విడనాడ లేకుంటే గురువు యందు విశ్వాసమేముంటుంది? బిందె పట్టుకోవాలంటే మన చేతికుండే జిడ్డుపోతే నీళ్ళ బిందె ఎత్తగలము. చేతికి బోలుడు జిడ్డు వుంటే బిందె జారిపోదా? కనుక రాగద్వేష అసూయాది భావాలు విడనాడి వారి స్మరణకు ఎక్కువకాలం కేటాయిస్తుంటే మనకు కావలసింది వారే చూస్తూ వుంటారు. మనకు ఏది అవసరమో అది వారు చూస్తారు. కానీ మనం కోరిందల్లా కాదు. మనకు అన్నం, గుడ్డ, ఆరోగ్యం ఉండాలి. తక్కిన ప్రాపంచిక విషయాలలో సంబంధం లేకుండా ఉండాలి.




శ్రీ షిర్డీ సాయిబాబా శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

## నిరంతర స్మరణకు దోహదం చేసే ఉత్తమ జీవన విధానానికి శ్రీ సార్ సూచించిన సాధనా మార్గాలు

ఓమ్

1. మన పుణ్య పాపాలే మనకు (1) తోడుగాను
   (2) అడ్డంకులుగానూ నిలిచేది.

ఇతరులను గురించి మాట్లాడడం, వినడం వలన వారి పాపాలు మనకు చేరడం మన పుణ్యం వారికి సంక్రమించడంగను ఇతరులను గురించి మాట్లాడడం వినడం మానాలి.

2. నిత్యం అనుకున్న ప్రకారం కాలము, మనస్సు సాయికి (భగవంతునికి) సమర్పించడం.

ఆ కాలములో ధ్యానం చేయవచ్చు. పూజ పారాయణ స్తోత్రం ఏదైనా ఎప్పుడు ఏది చేయాలనిపిస్తే అది చేయడం.

3. పారాయణలో - పరాయణత్వం ఉండాలి. అది లేకుంటే నిష్ప్రయోజనం - పరాయణత్వం ఉండాలి. అంటే సాయి మన మనస్సుకు ఇచ్చిన భావాలు comments ఆ లీలలను గురించి వ్రాయడం ముఖ్యం.

4. పూజగానీ, హారతులు గానీ చదువుతూ వాటిలో ప్రతి పదము యొక్క అర్థం లోతుగా హృదయ గతమయ్యేటట్లు అర్థం చేసుకుంటూ ఆ అర్థాన్ని ఆచరణలో పెట్టే తీవ్రకృషి చేయాలి. ఇది ఆచరణకు కష్టమే. కానీ రోగికి మందు చేదుగా ఉందని మానితే జబ్బు తగ్గుతుందా?

5. శ్రీ శివనేశన్ స్వామి వారు k. హరి బాబు, గూడూరు వారికి చెప్పిన పేరుత విషయం - విశ్వసించి మన పూజ, హారతులు ఎలా చేయాలో అప్పుడు హృదయ స్పందన ఎలా ఉండాలో చూచుకోవాలి.

6. ఇవన్నీ జరగాలంటే ఆశ పూర్తిగా చావాలి. అదే వైరాగ్యము.

7. మలదోష నివారణకు నిష్కామ కర్మ ఎంతైనా అవసరం.

ఇవి సరిగా జరగాలంటే సాయి ఇంతవరకు మనలను కాపాడిన సన్నివేశాలు నిత్యం తప్పనిసరిగా మననం చేసుకొని - ఆయన అనుక్షణం మన్నవైపే చూస్తున్నాడని, వారిని తలచకుండా అన్య చింతలలో మునిగియుండడం అనుక్షణం చేసే అపరాదము అనే శ్రీ మాష్టారి మాటను సర్వ వేళలా మరువరాదు.

ఇవి చేస్తుంటే ఆ తర్వాత మార్గం వారే చూపుతుంటారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్థిస్తూ
మీ
పె.సుబ్బరామయ్య

## నిరంతర స్మరణకు దోహదం త్రికరణ సుద్ధి అలవారచుకోవటం :


ఓమ్

<u>త్రికరణ శుద్ధి లోపం</u>

మానవులకు త్రికరణ శుద్ధిలోపించింది సుబ్బరామయ్యా ఎంత చిత్రమో చూడు. రోజుకు ఎన్ని మార్లయినా అష్టోత్తరం చేస్తాము కానీ ఆ విధంగా ఎప్పుడయినా చింతన చేశామా? బహిరంతరములందు వ్యాపించి యున్నావు. మా హృదయంలో ఉన్నావు. ప్రాణవాయువు, ప్రాణ చలనమూ నీవే నీవులేని తావే లేదు. సర్వకాల సర్వావస్థల యందూ ఉన్నావు అన్నాము కానీ కాలము వృధా చేయకుండా తీరిక సమయంలలోనైనా భగవంతుని ఈ గుణాలను చింతన చేస్తున్నామా? మనం తాగే నీరు భగవంతుడు ప్రసాదించినదే గదా? అంతకంటే తీర్థమేమున్నది. అంతకంటే పవిత్రమైన దేముంది. ఈ విషయమెప్పుడైనా గమనించి చింతన చేశామా? ప్రాణవాయువు భగవంతుడే, ప్రాణచలనమూ భగవంతుడే. ఆ దృష్టితో శ్వాసను ఏప్పుడైనా గమనించామా? పృథివి, ఆపస్సు, తేజస్సు, వాయువు, ఆకాశము నీవేనని అష్టోత్తరంలో చెపుతున్నాము. ఆపస్సంటే నీరు కదా! ఆ నీటితో ఎన్నోమార్లు స్నానం చేస్తూ కూడా భగవంతుడే నా శరీరానికి స్వస్థత చేకూర్చేందుకు ఈ నీటి రూపంలో నాకు సహకరిస్తున్నాడు అని ఎప్పుడైనా తలచామా? దేహస్థ పృథివి ఆపస్సు, తేజో, వాయు రాకాశ స్వరూపాయ నమః అంటున్నాము. ఆ పంచభూతములూ భగవంతుడే. ఈ దేహాన్ని ఆడించే శక్తి భగవంతుడే గదా? పైవిధంగా ఎప్పుడైనా చింతన చేస్తున్నామా? ఇదంతా త్రికరణ శుద్ధి లోపం కాదా? పై విధంగా తీరిక వేళల్లోనైనా ఆలోచనా స్రవంతిలో కొట్టుకొని పోకుండా పై విధంగా చింతన చేస్తుంటే భేదమనే అడ్డుగోడ తొలుగుతుంది. సాయి కృప కొంతవరకైనా పొందగలుగుతాము. అని విరమించారు.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

## సార్ తమ భక్తులకు నిరంతర స్మరణ కలిగేటట్లు చేసిన సంఘటనలు:


ప్రసాద్ కి పెళ్ళయిన తర్వాత సుమారు రెండు నెలలకు సార్ ప్రసాద్ తో "స్వామి గురించి చిన్న పుస్తకాలలో ఉన్న ప్రతి లీలను ఒకటి రెండు వాక్యాలతో వ్రాసి పెట్టుకుంటే ఎవరైనా ఏదైనా లీల చెపితే ఆ లీల గ్రంధస్థం చేసామో లేదో తెలుస్తుంది" అని చెప్పారు. స్వామి లీలలను ప్రసాద్ ఒకటి, రెండు వాక్యాలలో వ్రాస్తూ ఉండటం వలన అతని మనస్సు అంతా స్వామి మీదే లగ్నం అయ్యింది.

ఒకసారి ప్రసాద్ విజయవాడ నుండి గొలగమూడి వస్తూంటే  సార్ ఫోన్ చేసి ఒక స్వామి లీల ఏ పుస్తకంలో ఉంది అని అడిగారు. ప్రసాద్ చెప్పలేక పోయాడు. ఆ క్షణం నుండి గొలగమూడి వెళ్ళే దాకా స్వామి స్మరణతో సమయాన్ని సద్వినియోగం చేసుకోగలిగాడు. సార్ ఫోన్ చేసే దాకా స్వామి స్మరణ లేదు. సర్వజ్ఞులైన సార్ ప్రసాద్ కి ఫోన్ చేసి నిరంతర స్మరణ ప్రసాదించారు.

సాయి హాస్పిటలైజ్ అయిన ఒక సందర్భంలో అచ్చటి ఆహారము మరియు ఇతర పరిస్థితుల వల్ల సరిగా రాత్రి నిద్ర వుండేది కాదు, అలానే అప్పటి వరకు గొలగమూడి లో సార్ సాంగత్యంలో వుండేప్పు స్మరణ కూడా జరిగేది కాదు. ఇలా ఉండగా రెండవ రోజు  శ్రీ సార్ ఫోన్ చేసి సాయి వాళ్ళ అమ్మ గారితో అమ్మ మీరు హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యిన తరువాత ఇంటికి వెళ్ళేటప్పుడు  ఒకసారి కార్ లో అయినా సాయి ని ఇక్కడకు తెసుకువచ్చి స్వామికి దండం పెట్టి వెళ్లి పొండి (కృతజ్ఞతగా) అని చెప్పారు. శ్రీ సార్ ఆ కాల్ లో ఏమి మహత్యం ఉందో కాని సాయి ఆలోచన అంతా శ్రీ సార్ స్వామి పై తిరిగి పోయింది. పరిస్థితులు కూడా అలానే మారిపోయాయి. పాలు ఎక్కువ త్రాగటం వల్లనే నిద్ర పట్టటం లేదు అనే ఎరుక కలిగించారు. పగలు పడుకో బోతే ఒక డాక్టర్ వచ్చి పగలు పడుకుంటే రాత్రి నిద్ర ఎలా పడుతుంది అనటం తో పగలు సార్ స్వామి స్మరణతో గడవటం రాత్రి నిద్ర పట్టి త్వరగా కోలుకొని, తిరుగు ప్రయాణం లో 3 రోజులు సార్, స్వామి సన్నిధి లో గడపడం జరిగింది. శ్రీ సార్ సత్సంగం, హెచ్చరికల కారణంగా తరువాత నెల రోజులు దమ్మపేట లో రెస్ట్ తెసుకోవలసి వచ్చినా, ఆ నెల వ్యర్ధ సంభాషణలతో (పరామర్శలతో) గడపక, స్వామి స్మరణలో గడిపేలా చేసారు. తరువాత గొలగమూడి వచ్చాక సార్ ఎంతో సంతోషంతో ఉత్సాహపరచి మరింత స్వామి సార్ పై మనసు నిలిచేలా చేసారు. ఇలా లౌకికంగా కష్ట కాలమే అయినా, వ్యర్ధ ఆలోచనలతో సంభాషణలతో అతి జాగ్రత్త ల నెపంతో సార్ స్మరణ నుండి తొలగ నీయక వారి కృప, సర్వ సమర్ధత, ప్రేమలతో నిరంతర స్మరణ ప్రదాత గా నిలిచారు.  అలానే PhD చదివే టప్పుడు ఎన్నో భయాలను, అపోహలను తొలగించి, వారి సన్నిధికి రప్పించుకుంటూ, ఆరోగ్యం ప్రసాదిస్తూ, చదువులో ఏమాత్రం వెనకబడకుండా ఆత్మ స్థైర్యాన్ని ప్రసాదిస్తూ నిరంతర స్మరణ తో ఎన్నో దివ్యనుభవాలతో నడిపించారు. France చదువుకు వెళ్ళినప్పుడు మరల మరపు వచ్చిన సన్నివేశంలో "నువ్వు అక్కడ చేసేవి నాకు తెలుస్తాయి" అన్న అనుభవములు ఇస్తూ  "నువ్వు అక్కడ చేసేవి నాకు ఎలా తెలుస్తాయి" చురక వేసి మరుపును తొలగించి మరల నిరంతర స్మరణ వైపు నడిపించారు. నిరంతర స్మరణ ప్రదాత శ్రీ సార్ !



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

## సద్గురు సుబ్బరామయ్య సార్ ఆరాధనా విశేషాలు

సార్ ఆరాధన జూన్ 9 వ తేదీన ఘనంగా జరిగింది. అడుగడుగునా సార్ కృప, దివ్య లీలలు భక్తులకు అనుభవమైనాయి.

### జూన్ 8 వ తేదీ వివరాలు:

- ఉదయం ఆరతి తర్వాత సత్సంగం ప్రారంభించటం తో సార్ ఆరాధన ప్రారంభించ బడింది.
- కొత్తగా తీసుకు వచ్చిన బీరువా పెడుతుంటే పడబోయేది కొన్ని సెకన్ల పాటు ఆగటం జరిగింది.
- సౌండ్ speaker ki, lighting 12,000 Rs చెప్పటం వల్ల ఇంకొక చోట అనికేపల్లి నుండి తెప్పిస్తే 3000 రూపాయల కు బాడుగ కుదరటం సార్ దయ.
- సాయి సుబ్రహ్మణ్యం మామగారిచే భజన ఆర్తితో జరిగింది.

### జూన్ 9 వ తేదీ న జరిగిన సంఘటనలు:

| From | | To | కార్యక్రమము | వివరాలు |
|---|---|---|---|---|
| 5:00 AM | - | 6:00 AM | అభిషేకం | |
| 6:00 AM | - | 6:30 AM | ఉదయ ఆరతి | |
| 6:30 AM | - | 6:45 AM | సార్ ప్రసంగం | సార్ సత్సంగం లో "పరుగులు తీయద్దు. మీకు రావలసిన వి వచ్చి తీరుతాయి. భగవంతుడికి ఇవ్వవలసిన సమయం ఇస్తే భగవంతుడే మనకు ఏమి కావాలో అవి చేస్తారు" అని చెప్పారు. |
| 6:45 AM | - | 7:30 AM | సార్ ప్రసంగం గురించి సత్సంగం | |
| 7:30 AM | | | ఫలహారం | |
| 8:00 AM | - | 9:00 AM | రుద్రాభిషేకం | |
| 9:00 AM | - | 10:45 AM | సత్సంగం | సార్ ని చూసి నేర్చుకో అనే శీర్షికలో క్రింది విషయాల గురించి మాట్లాడారు.<br>1. శ్రమతో సేవ - వేణుగారు<br>2. నియమపాలన - నాగేశ్వర రావు సార్<br>3. ధర్మాచరణ - నగేష్<br>4. గురుభక్తి - లక్ష్మక్క<br>5. సంపన్నత్వం సాధారణత్వం - శివరత్నం |
| 10:45 AM | - | 11:45 AM | షోడశోపచార పూజ | |
| 11:45 AM | - | 12:00 PM | సార్ లేఖలు ఆవిష్కరణ | |
| 12:00 PM | - | 12:30 PM | మధ్యాహ్న ఆరతి | |

| | | | | |
|---|---|---|---|---|
| 12:30 PM | | | భోజన ప్రసాదం | బోజనాలలో 2 రకాల వంటకాలు చేద్దామనుకున్నారు. కానీ 6 రకాల వంటకాలు చేయటం జరిగింది. ఇంత వంట కూడా తక్కువ సమయంలో అయిపోయింది. సుమారు 200 భక్తులు ప్రసాదం తీసుకున్నారు. అంతా సార్ దయ |
| 2:00 PM | - | 3:30 PM | సత్సంగం | సార్ ని చూసి నేర్చుకో అనే శీర్షికలో క్రింది విషయాల గురించి మాట్లాడారు.<br>6. కృతజ్ఞత - ప్రసాద్<br>7. శరణాగతి - సాయి సుబ్రహ్మణ్యం<br><br>సార్ తమకు చేసిన మేలును గుర్తుంచుకుంటూ పొత్తూరి వెంకటేశ్వరరావు, గొర్తి రవి, రవి వాళ్ళ నాన్నగారు మాట్లాడారు |
| 3:30 PM | - | 5:30 PM | సార్ తో కట్టడాల సందర్శనం | మధ్యాహ్నం 2 గం 30 ని ల వరకు ఎండ ప్రచండంగా ఉంది. మధ్యాహ్నం 4 గంటలకు జరగాల్సిన సార్ ఉత్సవం సాయంత్రం 6 గంటలకు చేద్దామనుకున్నారు. చిత్రంగా 3 గంటల నుండి గొలగమూడి మొత్తం కప్పి వాతావరణం చల్లబడింది. సార్ ప్రకృతిని శాసిస్తారు అని, తమ భక్తుల సత్సంకల్పాలను నెరవేరుస్తారని మనకు తెలుపుతున్నారు. |
| 5:30 PM | - | 6:15 PM | పిల్లలతో సార్ కి సేవ - శ్లోకాలు, పద్యాలు, పూజ | |
| 6:15 PM | - | 6:45 PM | సాయం ఆరతి | |
| 6:45 PM | - | 7:15 PM | భజన + పల్లకీ సేవ | |
| 7:15 PM | - | 8:45 PM | సాంస్కృతిక కార్యక్రమాలు + సార్ వీడియోలు | |
| 8:30 PM | | | భోజన ప్రసాదం | |
| 9:00 PM | | 9:20 PM | పవళింపు ఆరతి | |


శ్రీ సార్ ఆరాధన రోజు జరిగిన సత్సంగాలు అన్ని ఈ క్రింది ఫోల్డర్ లో వరుసగా విన వచ్చును.

https://drive.google.com/drive/folders/1UBywJbOHj2Zjc4PSEel18eyzkG_4N-ES?usp=sharing

శ్రీ సార్ ఆరాధనా సన్నివేశాల ఫోటోలు ఇచట కొన్ని తిలకించవచ్చు.




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి





REDMI NOTE 6 PRO
MI DUAL CAMERA


OFFICE ROOM
unity is strength
Helping hands are better than praying lips



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్




శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

















12










శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాష్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాష్టారు(1,2భాగములు)-శ్రీ మాష్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బాప్జి రంగప్పబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండీ స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ యుక్త దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ నాంపల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిప్పు సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. నాలుగు పుండేదాన్ని అక్క కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాష్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర